


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి




ఆదివారం 26 జనవరి 2025 6 పేజీలు


### సంక్షేమ పథకాల అమలుకు నేడు
# అట్టహాసంగా శ్రీకారం
### - అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుండి శ్రీకారం చుట్టడం జరుగుతోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు .ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. అనంతరం కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాల



అమలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి మండలంలో ప్రజాప్రతినిధులను సంప్రదించి వారి సూచన మేరకు ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసుకోవాలన్నారు. ఎంపిక చేసిన ప్రతీ గ్రామంలోనూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేదిక, షామియానా, తాగునీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లను చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలని, మధ్యాహ్నం ఒంటి గంటకు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టాలన్నారు. ఎంపిక చేసిన గ్రామంలోనే నాలుగు పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశంతో కూడిన వీడియోను ప్రదర్శించాలన్నారు. ఒక్కో పథకానికి గాను ప్రత్యేకంగా ఒక్కో బృందాన్ని (మిగతా 2లో)



### మహాత్మా గాంధీ విగ్రహాన్ని
# ఆవిష్కరించిన ఎమ్మెల్యే పోచారం

- రాజకీయంగా పదవులు వస్తాయి, పోతాయి కానీ చేసిన పని శాశ్వతంగా ఉంటుంది.
- మున్సిపాలిటీ పరిధిలో 650 కోట్ల రూపాయలు అభివృద్ధికి వెచ్చించాం.
- ఒక వార్డును ఆదర్శంగా తీర్చిదిద్ది, పట్టణ ప్రజలకు శుభ్రత గురించి వివరించాలని యోచన.
- రాబోయే 50 సంవత్సరాల వరకు బాన్సువాడ పట్టణానికి తాగునీటి ఎద్దడి ఉండదు
- పురపాలక సంఘ పాలకవర్గ సభ్యుల వీడ్కోలు సమావేశంలో వాఖ్యానించిన పోచారం.

**సూర్య బాన్సువాడ**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణ పురపాలక సంఘ ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా గాంధీ విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బాన్సువాడ పురపాలక సంఘ పాలకవర్గ సభ్యుల వీడ్కోలు సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోచారం



మాట్లాడుతూ., బాన్సువాడ పట్టణ తొలి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన వ్యక్తి జంగం గంగాధర్ అని కొనియాడారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల కంటే బాన్సువాడ మున్సిపాలిటీ ఒక అడుగు ముందులో ఉందని (మిగతా 2లో)

# ఎల్లారెడ్డిని స్మార్ట్ సిటీగా చేయడమే లక్ష్యం...!
### - త్వరలోనే బస్టాండ్‌ను ప్రారంభిస్తున్నాం..!
### - ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డిని స్మార్ట్ సిటీగా చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభో త్సవాలకు విచ్చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ 5.15 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశారు. అనంతరం (మిగతా 2లో)




### ప్రజాస్వామ్య పరిరక్షణకు
# ఎన్నికల వ్యవస్థ పునాది
### - ఓటు హక్కు విలువను ప్రతి ఒక్కరు గుర్తెరగా
### - జాతీయ ఓటరు దినోత్సవంలో కలెక్టర్ పిలుపు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎన్నికల వ్యవస్థ పునాదిగా నిలుస్తోందని, దీనిని గుర్తెరిగి ప్రతి ఒక్కరు ఎంతో విలువైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ అధ్యక్షత వహించగా, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా ముఖ్య అతిథిగా విచ్చేశారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అనంతరం, వీడియో క్లిప్ ద్వారా భారత (మిగతా 2లో)

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
### - రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ



**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి నియోజకవర్గం భిక్నూర్ కి చేందిన రామకృష్ణ గారి భార్య లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ అపరేషన్ చేయవలసిందని చెప్పగానే వాళ్ల కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున కాంగ్రెస్ నాయకులను సంప్రదించగా వెంటనే మన ప్రియతమా నాయకుడు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి విషయం చెప్పడంతో షబ్బీర్ అలీ వెంటనే (మిగతా 2లో)



# సంక్షేమ పథకాల అమలుకు నేడు అట్టహాసంగా శ్రీకారం

(మొదటి పేజి తరువాయి)

ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార భద్రత కార్డులకు తహసీల్దార్ నేతృత్వంలో, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపీడీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి గాను ఏ.పీ.ఓ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను నియమించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ఓవరాల్ ఇంచార్జీలుగా వ్యవహరిస్తూ నాలుగు సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గ్రామాలకు వెళ్ళడానికి ముందే ఆయా పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జాబితాలో నూటికి నూరు శాతం అర్హులు మాత్రమే ఉండేలా సరి చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులు ఉండకూడదని అన్నారు. ప్రజాపాలన గ్రామ సభల సందర్భంగా వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి, ఆయా పథకాల కింద అర్హుల పేర్లను జాబితాలో చేర్చాలని, పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలోనే వారికి కూడా పథకాల మంజూరీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందించాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా తప్పనిసరి లబ్ది చేకూరేలా చొరవ చూపాలని అన్నారు. అదే సమయంలో అనర్హులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి విమర్శలు, ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే పోచారం

(మొదటి పేజి తరువాయి)

తెలిపారు. రాజకీయంగా పదవులు వస్తాయి, పోతాయి కానీ చేసిన పని శాశ్వతంగా ఉంటుంది, పని చేసి మంచి పేరు తెచ్చుకున్నారని అభినందించారు. పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్తు దీపాల పరిష్కారం చేశారు. మౌళిక సదుపాయాలను కల్పించే బాధ్యత ఎమ్మెల్యేదే అయినప్పటికి దానిని పూర్తి స్థాయిలో మెరుగుగా నడిచేలా చూసే బాధ్యత మున్సిపాలిటీ కౌన్సిల్ దే అని అన్నారు. అందరి మన్ననలు పొందేలా పనిచేసిన పాలకవర్గ సభ్యులకు ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. రాబోవు రోజుల్లో ఎన్నికలు వచ్చే వరకు సబ్ కలెక్టర్, మేము ఉంటామని అన్నారు. జరిగిన అభివృద్ధి పనులు చెప్పక తప్పదని, వేరే వేరే పార్టీలలో ఉండచ్చు కానీ, కలిసి పనిచేసే సంస్కృతి బాన్సువాడ లో ఉందని, ఐదు ఏండ్లలో విమర్శలు, మనస్పర్థలు లేవని అన్నారు. ఏ పని చేయాలన్న ప్రజల, అధికారుల సహకారం లేనిది ఎం చేయలేమని,సహకారం లేనిదే సరిఅయిన ఫలితాలు రావని వాఖ్యణించారు. మున్సిపాలిటీ పరిధిలో 650 కోట్ల రూపాయలు అభివృద్ధికి వెచ్చించాని గుర్తు చేసారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ సహకారంతో పనిచేశానని, ఆగిపోయిన పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నిధులు సమకూర్చుకుంటున్నామని, ఎన్నికల తరువాత రేవంత్ రెడ్డి కొత్త ప్రభుత్వం ఏర్పాటు తర్వాత 10 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. ఒక వార్డును ఆదర్శంగా తీర్చిదిద్ది, పట్టణ ప్రజలకు శుభ్రత గురించి వివరించాలని యోచన,శుభ్రత ద్వారా ఆరోగ్య పరిరక్షణ జరుగుతుందని తెలిపారు. తను ఎమ్మెల్యేగా అయిన సమయంలో రెండే మంచి నీటి ట్యాంకులు ఉండేవని, ఇప్పుడు 52 కోట్లతో అమృత్ 2.0 పథకం ద్వారా బాన్సువాడలో 50లక్షల లీటర్ల పైచిలుకు కెపాసిటీతో తాగునీటి ట్యాంకులు నిర్మిస్తామని, రాబోయే 50 సంవత్సరాల వరకు బాన్సువాడ పట్టణానికి తాగునీటి ఎద్దడి లేకుండా చేస్తామని అన్నారు. బాన్సువాడలో సుమారు 600 మంది మాత్రమే ఇండ్ల కోసం వార్డు సభలలో దరఖాస్తులు పెట్టుకున్నారని, ఇండ్ల అవసరం చాలా తక్కువగా ఉందని గ్రహించామని, వారికి ఇందిరమ్మ ఇండ్ల పేరుతో 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని, ఈ 5 లక్షల రూపాయలు ఇంటి ఆడబిడ్డ పేరుతో పూర్తిగా ఎటువంటి టాక్సులు లేకుండా లబ్ధిదారుల బ్యాంకు ఎకౌంటులోకి జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం బాన్సువాడ పట్టణంలో నూతనంగా నిర్మించిన వైకుంఠ ధామం (హిందూ స్మశాన వాటిక) ను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ మరియు పాలకవర్గ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎన్నికల వ్యవస్థ పునాది

(మొదటి పేజి తరువాయి)

ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ సందేశం వినిపించారు. తదుపరి ఓటర్లతో...ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాజ్యాంగం ద్వారా ప్రసాదించబడిన ఓటు హక్కు ప్రజాస్వామ్య పరిరక్షణకు పునాదిగా నిలుస్తోందని గుర్తు చేశారు. ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఎన్నికల సంఘం పకడ్బందీగా ఎన్నికలు జరిపిస్తోందని, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ప్రతీసారి వినూత్న పద్ధతులను ప్రవేశపెడుతూ ప్రజలలో చైతన్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే గత ఎన్నికల్లో 80 ఏళ్ళు పైబడిన వృద్ధులు, నలభై శాతానికి పైగా వైకల్యం కలిగిన దివ్యంగులకు ఇంటి నుండే ఓటు వేసే వెసులుబాటు కల్పిస్తూ ఓట్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చిందని గుర్తు చేశారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, ఆయా పార్టీల వారు ప్రచార అనుమతుల కోసం ఆన్ లైన్లో దరఖాస్తులు చేసుకునేలా అనుమతుల ప్రక్రియను సులభతరం చేసిందన్నారు. ఎక్కడైనా ఎన్నికల నియమావళి ఉల్లంఘనలను గమనిస్తే ప్రజలు ఫిర్యాదు చేసేందుకు వీలుగా సి-విజిల్ వంటి యాప్ లను కూడా ఎన్నికల సంఘం అందుబాటులో ఉంచిందని అన్నారు. మన దేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా కొనసాగుతున్న ఓటింగ్ వ్యవస్థ వల్ల అధికార మార్పిడి ప్రక్రియ సాఫీగా జరుగుతోందని, ఇది దేశాభివృద్ధికి కూడా దోహదపడుతోందని కలెక్టర్ గుర్తు చేశారు. ఎంతో కీలకమైన ఎన్నికల ప్రక్రియ నిరాటంకంగా జరిగేందుకు అధికారులతో పాటు స్వచ్ఛంద సంస్థలు, ఎన్.సీ.సీ క్యాడెట్లు తదితరులు సైతం తమవంతు సహకారం అందిస్తున్నారని అన్నారు. ఎన్నికల కమిషన్ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఇదివరకు ఏడాదికి ఒక పర్యాయం చేపట్టేదని, ప్రస్తుతం ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ కార్యక్రమాన్ని చేపడుతోందని తెలిపారు. 17 సంవత్సరాల వారు కూడా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకుంటే, వారికి 18 సంవత్సరాలు నిండిన వెంటనే ఓటరు జాబితాలో పేరు నమోదు చేయడం జరుగుతుందని సూచించారు. ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయాల్సిందిగా పలువురి నుండి వచ్చిన అభ్యర్థనలను తప్పనిసరిగా పరిగణలోకి తీసుకుంటూ ఈ.సీ.ఐకు ప్రతిపాదిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రజలు ఎవరైనా సరే కలెక్టరేట్ తో పాటు సహాయ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలను సంప్రదించి ఎన్నికలతో ముడిపడిన అంశాలపై తమ సలహాలు, సూచనలను అందించవచ్చని తెలిపారు. ముఖ్య అతిథి వికాస్ మీనా, అదనపు కలెక్టర్ అంకిత్ లు మాట్లాడుతూ, స్వేచ్ఛాయుత వాతావరణంలో మనకు నచ్చిన నాయకులను ఓటు ద్వారా ఎన్నుకునే అవకాశం కేవలం ఓటు హక్కు ద్వారానే సాధ్యమని, నా ఒక్క ఓటుతో ఏమవుతుందిలే అనే భావన ఎంతమాత్రం సరికాదని, ప్రజాస్వామ్య పరిరక్షణలో, మంచి పాలకులను ఎన్నుకోవడంలో ప్రతి ఓటూ ఎంతో కీలకమైనదని సూచించారు. అప్పుడే ప్రజాస్వామ్యం మరింతగా పరిఢవిల్లుతుందని సూచించారు. ఎన్నికలలో ఎలాంటి ప్రలోభాలకు ప్రభావితం కాకుండా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో క్రమం తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకుంటున్న 80 ఏళ్ళు పైబడిన సీనియర్ సిటిజన్లు నాగుల సాయమ్మ, కొట్టూర్ ఇందిరా, అవధూత భూమయ్య, మెరుగు ఒడ్డెమ్మ, అంకం సుశీల, వై.నర్సయ్యలను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా కొత్తగా నమోదైన యువ ఓటర్లు నబీలా నూరిన్, లోకేష్ గౌడ్ అంబటి, షేక్ సుమేర్, సయ్యద్ అబ్దుల్ రెహమాన్, అబ్దుల్ ఇర్ఫాన్, రాచర్ల భవన్ కుమార్ లకు కొత్త ఓటరు ఐ.డీలను అందించి సత్కరించారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జిల్లా స్వీప్ అధికారి సురేష్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు, ఎన్.సీ.సీ క్యాడెట్లు, పెద్ద సంఖ్యలో ఓటర్లు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిని స్మార్ట్ సిటీగా చేయడమే లక్ష్యం...!

(మొదటి పేజి తరువాయి)

ఎల్లారెడ్డి బస్టాండ్ నిర్మాణ పనులు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు పూర్తి చేయాలని మరియు బస్టాండ్ నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చిందని తెలిపారు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎప్పుడు జరిగిన అభివృద్ధిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిపిస్తున్నామని తెలిపారు, బస్టాండు, మినీ ట్యాంక్ బండ్, హెవే నిర్మాణ పనులు శర వేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే బస్టాండ్ కూడా ప్రారంభిస్తామని తెలిపారు. ఏ పనికి కూడా నిధులు ఆగకుండా ఎల్లవేళలా కాంటాక్టర్లతో మాట్లాడుతూ పనుల పురోగతిని తెలుసుకుంటున్నామన్నారు. మంచి నాణ్యతతో నిర్మించాలని కాంట్రాక్టర్లకు ఆదేశించామని తెలిపారు. అధికారులకు యుద్ధ ప్రాత్రిపదికన నిర్మాణ పనులు పూర్తి చేయాలని నిర్మాణంలో ఎటువంటి నాణ్యత లోపం జరగకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, పద్మ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి, వార్డ్ కౌన్సిలర్స్ మహేశ్వరి విద్యాసాగర్, నునుగొండ భూదేవి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కురుమ సాయిబాబా, పాఠకుల వినోద్ గౌడ్, ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ మత్త మాల ప్రశాంత్ గౌడ్, మైనార్టీ నాయకులు ఆరిఫ్ , ఇంతియాజ్ ,, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజి తరువాయి)

స్పందించి నిమ్స్ హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడి రామకృష్ణ భార్య లక్ష్మి కీ ప్రభుత్వం తరపు నుండి చికిత్స నిమిత్తం1,50,000/-రూపాయల ఎల్.ఓ.సి ఇవ్వడం జరిగింది. అంతే కాకుండా జిల్లాలో పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కీ రామకృష్ణ గారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బడా రామ్ మందిర్ సంఘటన స్థలాన్ని పరిశీలించిన అర్బన్ ఎమ్మెల్యే

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



గాజుల్ పేట్ బడా రామ్ మందిర్ లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని నేడు లిఅర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పరిశీలించడం జరిగింది. ఇందూర్ నగరంలో అతిపురాతనమైన దేవాలయం బడా రామ్ మందిర్ లో గోశాల పక్కన ఉన్న గడ్డివాముకు అగ్ని ప్రమాదం జరగటం దురదృష్టకరం అన్నారు. అదృష్టవశాత్తు పక్కనే ఉన్న గోవులకు ఎటువంటి నష్టం జరగలేదన్నారు. సంఘటన విషయమై దేవాదాయ శాఖ అధికారులతో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడి సంఘటనకు గల కారణాలు అడిగితెలుసుకున్నారు, ఇప్పటివరకు బాధ్యులైన వారిని గుర్తించకపోవడం కనీసం పోలీస్ శాఖకు పిర్యాదు చేయకపోవడం పై మండిపడ్డారు, మందిరానికి చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడం, సెక్యూరిటీ లేకపోవడం వల్ల అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆలయ కమిటీ, స్థానికులు ఎమ్మెల్యే కి విన్నవించుకోగ ఎమ్మెల్యే గారు స్పందిస్తూ దేవాదాయ శాఖతో మాట్లాడి త్వరలో ప్రహరీ నిర్మాణంతో పాటు సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మినారాయణ, స్థానిక కార్పొరేటర్ బట్టు రాఘవేందర్, గోకుల్ గోసేవ సమితి అల్లాడి రాజు , కృపల్ సింగ్, డివిజన్ బీజేపీ నాయకులు, బాల కృష్ణ, సుధాకర్, రమేష్, దీపక్,వెంకటరాములు,తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### - ఆర్డిఓ మన్నె ప్రభాకర్

సూర్య ఎల్లారెడ్డి



ప్రతి ఒక్కరూ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో ప్రభాకర్, డీఎస్పీ శ్రీనివాస్, ఏఎంసీ చైర్పర్సన్ రజిత వెంకట్రామిరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా నుంచి గాంధీచౌక్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కొత్త ఓటర్లకు ఓటుహక్కు పత్రాలు అందజేశారు. సీనియర్ సిటిజన్లను శాలువాతో సన్మానించారు. అనంతరం ఓటు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ మహేందర్, సీఐ రవీందర్నాయక్, ఎస్సై బొజ్జ మహేష్, ఎంఈవో వెంకటేశం, ఎంపీడీవో ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మదన్ మోహన్

## - పాత్రికేయులకు అన్ని రకాలుగా తన వంతు కృషి చేస్తా..

## - సూర్య దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మదన్మోహన్

సూర్య ఎల్లారెడ్డి



ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చేతుల మీదుగా సూర్య దినపత్రిక క్యాలెండర్ ను శనివారం ఉదయం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఆవిష్కరించారు అనంతరం అనంతరం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా నిలిచిన నాలుగవ స్తంభం ఐన పత్రికలను కొనియాడారు అందులో సూర్య పత్రిక సామాన్య ప్రజల లోకి చొచ్చుకొని పోయి నిజాలను నిర్భయంగా రాయ డంలో ముందుంది అని కొనియాడారు , అన్ని వర్గాల ప్రజలను అన్ని పార్టీలను సమదృష్టితో చూస్తూ నిజాలను వెలిగితేస్తున్న సూర్య పత్రిక యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు అందులో పని చేస్తున్న పాత్రికేయులను కొనియా డారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ సుధీర్ కుమార్ గాండ్ల, కామారెడ్డి ఆర్సి నక్క సిద్దిరాములు, కామారెడ్డి జిల్లా క్రైమ్ రిపోర్టర్ సాయిలు, ఎల్లారెడ్డి నియోజకవర్గం ఆర్సి ఇంచార్జ్ వెంకట్ ఆకుల, లింగంపేట్ నాగిరెడ్డిపేట్ పాత్రికేయులు పాల్గొన్నారు పాత్రికేయులకు అన్ని రకాలుగా తన వంతు కృషి చేస్తానని, తెలిపారు ఈ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, మున్సిపల్ కౌన్సిలర్లు నునుకొండ భూదేవి శ్రీనివాస్, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు బొంబాయి అరుణ, మహేశ్వరి విద్యాసాగర్ , సొసైటీ వైస్ చైర్మన్ మత్త మాల ప్రశాంత్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, పాతకుల వినోద్ గౌడ్, అడవి లింగాల్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలీస్ నాగరాజు, ప్రముఖ వ్యాపారవేత్త కామారెడ్డి వైశ్య సంఘ అధ్యక్షుడు కంచర్ల బాలకిషన్ గుప్తా, ఎం సాని సుధాకర్ గుప్తా, గాండ్ల పాపన్న, మైనారిటీ నాయకులు సయ్యద్ ఆరిఫ్ , సయ్యద్ గఫార్ ,మాము, ఇంతియాజ్, కార్యక్రమంలో పాల్గొన్నారు

## అబ్దుల్ జావిద్‌కు ఉత్తమ ఆర్టీసీ డ్రైవర్ గా పురస్కారం

సూర్య,లింగంపేట



ఉత్తమ ఆర్టీసీ డ్రైవర్ గా పురస్కారం అందుకున్న అబ్దుల్ జావిద్ కు ఆర్టిసి డిఎం ఇందిరా,ఆర్టిఏ, పోలీస్ అధికారులు,ఆయనను ఘనంగా సన్మానిం చారు. గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా ఆయనకు షాలువ కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా ఆర్టీసీ డిఎం ఇందిరా మాట్లాడుతూ లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన అబ్దుల్ జావిద్ గత 29 సంవత్స రాలుగా ఆర్టీసీ డ్రైవర్గా విధులు నిర్వహిస్తున్నాడని విధి నిర్వహణలో ఎలాంటి ప్రమాదాలు చేయకుండా ప్రయాణికులను సురక్షితంగా గమ్యాన్ని చేర వేసి ప్రజల,అధికారుల మన్ననలు పొందిన ఇతనికి ఉత్తమ డ్రైవర్ గా పురస్కారం రావడం జరిగిందని ఆమె ఆయనను అభినందించారు.2024 సంవత్సరంలో కూడా అధికారులు నుండి ఉత్తమ డ్రైవర్ పురస్కారం అందుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టిఏ,ఆర్టీసీ, పోలీస్,(టాఫిక్, సిబ్బంది పాల్గొన్నారు. ఆయనను లింగంపేట్ గ్రామస్తులు మండల నాయ కులు,తోటి ఆర్టీసీ సిబ్బంది అభినందించారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం

సూర్య మోర్తాడ్



భారత ఎన్నికల సంఘం వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం గా జరుపుకుంటారు. ఇందులో భాగంగానే మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యత పై పోటీలు నిర్వహించగా, విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముందుగా మానవహారం, ర్యాలీ చేపట్టారు. పాఠశాల ఆవరణలో విద్యార్థినీలు వేసిన ముగ్గులు అందర్నీ ఆకట్టుకున్నాయి. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు సర్టిఫికెట్స్ ను అందజేశారు. అనంతరం పాఠశాల సిబ్బంది ఓటు హక్కు పైన ప్రజాస్వామ్య వ్యవస్థ పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ సర్దార్ మహిముద్దీన్, ఉపాధ్యాయురాళ్లు సరిత, గీత తో పాటు గ్రామ బూత్ లెవెల్ ఆఫీసర్స్ ఏ. జ్యోతిబాయి, ఘణశారద, సులోచన పాల్గొన్నారు.

## గుంతలు పూడ్చిన - యువకులు

సూర్య - మోపాల్

మంచిప్ప ప్రధాన రహదారి పై ఏర్పడిన గుంతల్లో ఇటీవల ఓ ద్విచక్ర వహనం అదపుతప్పి ఓ మహిళా మృతి చెందింది. శనివారం మంచిప్ప రహదారి పై మూడు కిలోమీటర్ల మేర ఏర్పడిన గుంతలను మొరముతో పూడ్చి వేశారు. యువకుల స్పందనకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూర్పు రాజేష్, శ్రీను, భాస్కర్, ప్రవీణ్, దినేష్, మహేష్,మహిపాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు విలువను కాపాడాలి...తాసిల్దార్

సూర్య రాజంపేట



ఓటు హక్కు విలువను కాపా డాలని రాజంపేట తాసిల్దార్ అనిల్ అన్నారు. శనివారం తాసిల్దార్ కార్యాలయం ముందు జాతీయ ఓటరు దినోత్సవం 2025 ను భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగిం చుకొని ఓటుహక్కు విలువను కాపాడాలని అన్నారు. నిజాయితీ పరులకు ఓటు వేయడం ద్వారా సుస్థిర ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. పట్టణాల్లో పోలింగ్ శాతం తక్కువ గాను, పల్లెల్లో పోలింగ్ శాతం ఎక్కువగా జరుగుతుందని అన్నారు. చదువుకున్న అర్హత కలిగిన వారు బాధ్యతగా ఓటు వేయడం బాధ్యతగా గుర్తించాలని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు అందరికీ సమానులే అని వివరించారు. దేశంలో 2024 లో జరిగిన ఎన్నికల్లో 99 కోట్ల మంది ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోగా 66 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగిం చుకున్నారని తెలిపారు. 1950 సంవత్సరంలో భారత సంఘం ఏర్పాటు అయ్యిందని, 2020 నుండి జాతీయ ఓటరు దినోత్సవాలను జరుపుకుం టున్నామని తెలిపారు. అనంతరం సమావేశానికి హాజరైన వారందరిచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమానికి ముందు భారత ఎన్నికల కమీషనర్ సందేశాన్ని వినిపించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో.ఆర్ఐ.సిబ్బంది పాల్గొన్నారు..

## ఎల్లారెడ్డి ఎనిమిదవ వార్డులో కోటి 65 లక్షల తో అభి వృద్ధికి కి శిలాఫలకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మదన్మోహన్

### - కార్యక్రమాలను పర్యవేక్షించిన మహిళ వార్డ్ కౌన్సిలర్ నునుగొండ దేవి శ్రీనివాస్..

సూర్య ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో మున్సిపల్ 8 వార్డ్ లో అభివృద్ధిలో భాగంగా శనివారం వార్డ్ మహిళ కౌన్సిలర్ నునుగొండ భూదేవి శ్రీనివాస్ ఆధ్వర్యం లో శిలాఫలకాన్ని ప్రారంభోత్సవం చేశారు. మున్సిపల్ అభివృద్ధిలో భాగం గా ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఒక్కకోటి 65 లక్షలతో 8 వ వార్డులోని సిసి రోడ్డు మురికి కాలువ నిర్మాణం కొరకు శిలాఫలకాన్ని శంకుస్థాపన చేశారు అనంతరం అనంతరం పక్కనే ఉన్న ఊరుని కాపాడుతున్న ఊరడమ్మ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకం వద్ద మాట్లాడుతూ ఎల్లారెడ్డి పట్టణ కేంద్రాన్ని సుందర పట్టణంగా తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తున్నానని అన్ని వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలను చేస్తానని, అండర్ డ్రైనేజీ నిర్మించి మున్సిపల్ నిబంధన ప్రకారం రోడ్డును వెడల్పు చేసి సిసి రోడ్డు వేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, వార్డు మహిళా కౌన్సిలర్ నునుగొండ దేవి శ్రీనివాస్, ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్, కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు కురమ సాయిబాబా, పాతకుల వినోద్ గౌడ్, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు, బొంబాయి అరుణ. అశీలి అశోక్ అప్ప, మైనార్టీ మండల అధ్యక్షుడు ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.



## కామారెడ్డి జిల్లా టీజీవీపీ కార్యదర్శి గా నవీన్ నియామకం..

సూర్య రాజంపేట

కామారెడ్డి జిల్లా గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఆవరణలో తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భానుచందర్ ఆచార్య ఆదేశాల మేరకు కామారెడ్డి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శిగా నవీన్, నియమించడం జరిగింది. కార్యక్రమానికి విచ్చేసినటు వంటి కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ అనిరుద్ రాజు మాట్లాడుతూ.తెలంగాణ మలిదశ ఉద్యమాల్లో తెలంగాణ విద్యార్థి పరిషత్ కీలకపాత్ర పోషించడం జరిగింది.తెలంగాణ విద్యార్థి పరిషత్ పూర్తిగా విద్యార్థుల పట్ల పోరాడే సంస్థగా పనిచేస్తుందని చెప్పడం జరిగింది.తెలంగాణ విద్యార్థి పరిషత్ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు ఏ యొక్క రాజకీయ పార్టీకి అనుబం ధంగా లేని ఒకే ఒక్క విద్యార్థి సంఘం గా తెలంగాణ విద్యార్థి పరిషత్ అని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది.సంస్థను బలోపేతం చేయాలి అని అలాగ ప్రతి కళాశాలలో కమిటీలు మండల కమిటీలి వేయాలి అని చెప్పి నియామక నియామక పత్రం అందజేయడం జరిగింది

## విద్యార్థుల చదువే భావితరాలకు వెలుగు

### - క్లస్టర్ రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ

సూర్య,లింగంపేట్



విద్యార్థుల చదువే బావి తరాలకు వెలుగని లింగంపేట్ మండల క్లస్టర్ రిసోర్స్ పర్సన్ సత్యనారా యణ అన్నారు.ఆయన శనివారం మండలంలోని రాంపల్లి, ఐలాపూర్, రాంపల్లి తండాలో బడి బయట పిల్లల సర్వే నిర్వహించారు.అందులో భాగంగా ఐలాపూర్ గ్రామానికి చెందిన ఎల్లవ్వ గారి ప్రత్యూష,4 వ తరగతి వరకు చదువుతూ గత మూడు నెలల నుండి ఇంటి వద్దనే అంటూ తన తమ్ముడి సంరక్షణ కోసం బడి మానేసినట్లు విద్యార్థి తెలుపారని పేర్కొన్నారు. బడిఈడు పిల్లలు బడిలో ఉండాలని వారి తల్లి దండ్రులకు అవగాహన చేసామన్నారు.చదువు కుంటే పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.ప్రభుత్వం ఉచిత, చదువు,పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, రాగి జావ,అందిస్తుందన్నారు.తమ పిల్లల భవిష్యత్తు దృష్టిలో ఉంచకొని ప్రతి రోజు పిల్లలని బడికి పంపాలని కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.అనంతరం ప్రత్యూషను 4 వ తరగతిలో రీ అడ్మిషన్ చేర్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల దామోదర్,పద్మ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్‌లో జాతీయ ఓటర్ల దినోత్సవం

### - జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మాక్ ఎన్నికలు

సూర్య నాగిరెడ్డి పేట్



మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.వేడుకల్లో భాగంగా మాక్ ఎలక్షన్స్ నిర్వహించారు. పదో తరగతికి చెందిన నలుగురు విద్యార్థులు నాలుగు రోజుల క్రితం నామినే షన్లు దాఖలు చేసి పాఠశాల ఆవరణలో ప్రచారం నిర్వహించారు. పాఠశాల లోని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులందరూ బ్యాలెట్ పేపర్ల ద్వారా తమ ఓటు వినియోగించుకున్నారు.ఓట్ల లెక్కింపు పూర్తయిందని పాఠశాల ప్రిన్సిపల్ రాంప్రసాద్ తెలిపారు.కె.అంకిత్‌కు 191, బి.కీర్తి వర్ధన్‌కు 167, ఎం.కీర్తి సాయికి 103,ఎన్.నికితకు 101 ఓట్లు వచ్చాయని తెలిపారు. హెడ్ గర్ల్‌గా ఎన్.కీర్తి సాయి,హెడ్ బాయ్‌గా కె.అంకిత్‌ని ప్రకటించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రిన్సిపల్ రాంప్రసాద్ హెడ్ బాయ్ మరియు హెడ్ గర్ల్‌కు ఎన్నికల ఫలితాల ధృవీకరణ పత్రాలను జారీ చేశారు.జరిగిన సభలో విద్యార్థులు,ఉపాధ్యాయులు ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు.మాక్ ఎలక్షన్స్ ఉద్దేశ్యం విద్యార్థులలో ప్రజాస్వామ్య సూత్రాలు మరియు ఓటింగ్ ప్రక్రియ గురించి అవగాహన కల్పించడం అని ప్రిన్సిపల్ తెలిపారు.పిల్లల తల్లిదండ్రులు కూడా మాక్ ఎలక్షన్ ప్రక్రియను వీక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముగిసిన "బార్"క్రీడాపోటీలు

సూర్య ఇందూర్



నిజామాబాద్ బార్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో గణతం త్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలు శనివారం ముగిసిన ట్లు బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ తెలిపారు. క్రికెట్, చెస్,క్యారమ్స్, షెటిల్ న్యాయమూర్తులు,న్యాయవాదుల మధ్య స్నేహపూర్వకంగా జరిగినట్లు తెలిపారు. శనివారం నిజామాబాద్ నగరంలోని నాగారం స్టేడియంలో న్యాయమూర్థులు,న్యాయవాదుల మధ్య జరిగిన క్రికెట్ పోటీలో న్యాయమూర్తుల జట్టు మొదట బ్యాటింగ్ చేసి మొత్తం పది ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 95 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన న్యాయవాదుల జట్టు 92 పరిగులు చేసి ఓటమిపాలుఅయింది. విజేతలకు రిపబ్లికన్ డే న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల ముఖ్యఅతిథిగా పాల్గొనే కార్యక్రమంలో బహుమతుల ప్రధానం జరుగుతుందని జగన్ అన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి 27 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన ఎల్. విష్ణువర్ధన్ రెడ్డి .

## - మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి గత స్మృతులను గుర్తు చేసుకున్న అనుచరులు..!

సూర్య ఎల్లారెడ్డి.

అలానాటి కిషన్ రెడ్డి( లొంకలపల్లి ) కీర్తి శేషులైన మాజి శాపన సభ్యుడు మృతి చెంది నేటికీ 25 వ సంవత్సరం అవుతుందనీ ఆయన అన్న కుమారుడైన లింగారెడ్డి గారి విష్ణువర్ధన్ రెడ్డి చేతుల మీదుగా ఆయన వర్ధంతిని ఏర్పాటు చేశారు వర్ధంతి నీ పురస్కరించుకొని స్థానిక పెద్ద మజీద్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గత స్మృతులను గుర్తుకు చేసుకున్నారు కీర్తిశేషులు అయిన పుణ్య దంపతులు బుచ్చమ్మ కేశవరెడ్డి ( దంపతుల కుమారుడు) లోంక లపల్లి కిషన్ రెడ్డి ఆనాటి తెలుగుదేశం పార్టీలోకి, ఎన్టీ రామారావు ఆధ్వర్యంలో పార్టీలోకి చేరి ఎల్లారెడ్డి నియోజకవర్గం నుండి గెలుపొందారు ఎల్లారెడ్డి నియోజకవర్గ సమస్యలనుపై ఆనాడే అసెంబ్లీలో గలం విప్పారు , జనం కోసం అలుపెరుగని



పోరాటం చేశారు ఆయన హయాంలో అనేక గ్రామాల్లో గుడులు ,గోపురాలు, అశుర్ ఖానా (పిర్లు) నిలపడానికి నిధులు కేటాయించారు భవన నిర్మాణలు చేశారు ప్రజల కోసం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించారనీ ఆయన తెలిపారు అనంతరం ఆయన ముఖ్య అనుచరులు తోట పోచన్న, గా%శీ%ల్ల పాపన్న,మాట్లాడారు యువతకు అండగా నిలబడి అనేక రకాలుగా వారికి తన వంతు సహాయ సహకారాలు అందించారు ఎమ్మెల్యే కిషన్ రెడ్డి వెంట ఎప్పుడు నమ్మకమైన వాళ్ళు అతని వెన్నంటి ఉండేవారు 1998 లో,అనుకోని పరిస్థితులలో ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నీ అతని స్వగృహం లో సేద తీరుతుండగా ఉదయం పూట అతని ఇంట్లోకి నక్సలైట్లు చొరబడి కాల్చి చంపారు అతని అంతిమయాత్రలో వేలాది మంది అభిమానులు పాల్గొన్నారు లోంకలపల్లి కిషన్ రెడ్డి అభిమానులు ఇప్పటికి అతన్ని గుర్తు చేసుకుంటు శనివారం మాజీ ఎమ్మెల్యే కీర్తి శేషులైన లింగన్న గారి కిషన్ రెడ్డి వర్ధంతి నీ పురస్కరించుకొని శ్రద్ధాంజలి ఘటించారు ఈ కార్యక్రమంలో లింగారెడ్డిపేట గ్రామానికి చెందిన బండారి బాలయ్య, ఎల్లారెడ్డి వాస్తవ్యులు వంజరి కాశీరాం, గాండ్ల పాపన్న, తోట పోచన్న, మాజి వైస్ ఎంపీపీ నునుగొండ శ్రీనివాస్,తో పాటు అభిమానులు బంగ్లి%శీ%టి శ్రీనివాస్, తమ్మల శ్రీనివాస్, కడపల్ల గుండయ్య, సందిరి ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

సూర్య రెంజల్



ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి తహసిల్దార్ శ్రవణ్ కుమార్ అన్నారు. శనివారం రెంజల్ మండల ంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో విద్యార్థులు కలిసి ప్రతిజ్ఞను చేపట్టారు. జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ... ఓటు అమూల్యమైనదని, ఓటు హక్కును వినియోగించుకొని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవికుమార్, కార్యాలయం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 68వ స్కూల్ గేమ్స్ జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలకు జడ్పీహెచ్ఎస్ తొర్లికొండ విద్యార్థి జక్కం శ్రావ్య

సూర్య నిజామాబాద్ రూరల్



ఇటీవల మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో జరిగిన రాష్ట్ర స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ అండర్-19 పోటీలలో జిల్లా జట్టు ప్రథమ స్థానం సాధించడంలో కీలకపాత్ర పోషించి ఈనెల 24 నుండి 28 వరకు స్పోర్ట్స్ కాంప్లెక్స్ స్టేడి యం, శంభాజీ నగర్, మహారాష్ట్ర లో జరుగుతున్న 68వ జాతీయ స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ అండర్-19 పోటీలలో పాల్గొంటున్నట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని జక్కం శ్రావ్య ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి ఎం శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## నేషనల్ గేమ్స్ కు DCDM గా ఈగ సంజీవ్ రెడ్డి

సూర్య నిజామాబాద్ రూరల్



ఈ నెల 28 నుండి ఫిబ్రవరి 14 వరకు ఉత్తరకండ్ లో జరిగుతున్న నేషనల్ గేమ్స్ కు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు అయినా ఈగ సంజీవ్ రెడ్డి ని డిప్యూటీ చీఫ్ డి మిషన్ గా నియమించారు. తెలంగాణ రాష్టం నుండి ఇద్దరినీ డిప్యూటీ చీఫ్‌డిమిషన్‌లుగా నియమించగా జిల్లా నుండి ఈగ సంజీవ్ రెడ్డి నియమించడం పట్ల జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ అంద్యాల లింగన్న, ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య జిల్లా కార్యవర్గం మరియు క్రీడా సంఘాల బాద్యులు హర్షం వ్యక్తం చేశారు.

## లైన్ మెన్ పోస్టును భర్తీ చేయాలని ఎమ్మెల్యేకు వినతి

సూర్య- బిక్కనూర్



మండలంలోని తిప్పాపూర్ గ్రామ విద్యుత్ లైన్ మెన్ పోస్టును వెంటనే భర్తీ చేయాలని కోరుతూ శనివారం గ్రామ బిజెపి నాయకులు ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డిని కోరారు. ఈ సందర్భంగా బీజేవైఎం మండల అధ్యక్షుడు పైడి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో గత కొంతకాలంగా విద్యుత్ లైన్ మెన్ లేకపోవడంతో విద్యుత్ కష్టాలు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యేకు విన్నపించారు. స్పందించిన ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి నెల రోజుల్లో గ్రామానికి లైన్ మెన్ ను నియమిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బసవ రెడ్డి, గ్రామ బిజెపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆరోగ్య తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: ప్రభుత్వ సలహాదారు

సూర్య- బిక్కనూర్



ఆరోగ్య తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సూచించారు. శనివారం మండల కేంద్రానికి చెందిన రామకృష్ణ కు ప్రభుత్వం నుండి మంజూరైన లక్ష 50వేల రూపాయల ఎల్‌ఓసి చెక్కును శనివారం అందజేశారు. రామకృష్ణ భార్య లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్ అవసరం ఉండగా నిరుపేద కుటుంబం కావడంతో రామకృష్ణ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులను కలిసి వివరించడంతో విషయాన్ని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకు రాగా వెంటనే స్పందించి బాధితురాలి శాస్త్ర చికిత్సల నిమిత్తం ఎల్‌ఓసిని అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు షబ్బీర్ అలికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, సింగిల్ విండో సొసైటీ చైర్మన్ గంగల్ల భూమయ్య, మాజీ ఎంపీపీ గాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, పార్టీ సీనియర్ నాయకులు నీల ఆంజనేయులు పట్టణ నాయకులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ని అడుగడుగునా అవమానించింది కాంగ్రెస్

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



కంటేశ్వర్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ లిఅర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు.. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు కావొస్తున్న సందర్భంగా బిజెపి గల్లీ నుండి ఢిల్లీ వరకు "హమారా సంవిధాన్" "హమారా స్వాభిమాన్ " అనే నినాదంతో సంవిధాన్ గౌరవ అభియాన్ నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు ఆనంద్ రావు, బీజేపీ %ూజ% మోర్చా జిల్లా అధ్యక్షులు శివ , బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంకర్ లక్ష్మి నారాయణ, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ ,బీజేపీ నాయకులు కొండా ఆశన్న ,మాయావర్ సాయిరాం , బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

సూర్య- బిక్కనూర్

అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ఎమ్మార్వో శివ ప్రసాద్ సూచించారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో వివిధ పాఠశాలల విద్యార్థులతో కలసి అవగాహన ర్యాలీని ప్రారంభించారు. 18 సంవత్సరాల యువతి యువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని, దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజు కిరణ్ రెడ్డి, గ్రామపంచా యతీ కార్యానివాహణాధికారి మహేష్ గౌడ్, మండల నోడల్ అధికారి శ్రీనాథ్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## రిపబ్లిక్ డే పరేడ్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్సిసి విద్యార్థి

### - కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్

సూర్య కామారెడ్డి



కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ధరావత్ మౌనిక ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ పరేడ్ కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ ఏ సుధాకర్ ను ప్రిన్సిపల్ ప్రత్యేకంగా అభినందించారు. ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ పరేడ్ కు దాదాపు ప్రతి సంవత్సరం మన కళాశాల ఎన్సిసి విద్యార్థులు ఎంపిక అవుతారని, ఇప్పటివరకు ఈ కళాశాల నుండి 40 మంది ఎన్సిసి విద్యార్థులు గణతంత్ర దినోత్సవ పరేడ్ లో పాల్గొనడం ఈ కళాశాల కు ఎంతో గర్వకారణమని, అంతేకాకుండా ఈ కళాశాల ఎన్సిసి విద్యార్థులు దేశవ్యాప్తంగా జరిగే రకరకాల జాతీయ క్యాంపులకు ప్రతి సంవత్సరం ఎంపిక అవుతున్నట్లు ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ ఏ సుధాకర్ తెలియజేసినారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు ధరావత్ మౌనికకు అభినందనలు తెలియజేసినారు.

## శ్రీ శబరిమాతాజీ ఆశ్రమ, తాడ్వాయి నూతన ట్రస్ట్ కమిటి ఎన్నిక.

సూర్య కామారెడ్డి



కామారెడ్డి జిల్లా లోని తాడ్వాయి మండల కేంద్రంలో కొలువై ఉన్న సద్గురు శ్రీ శబరిమాతాజీ ఆశ్రమ నూతన ట్రస్ట్ కమిటి నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా పట్లూరి అనంత రావు (రాజు/ మెదక్). ప్రధాన కార్యదర్శిగా నేతి కృష్ణ మూర్తి (తూప్రాన్), కోశాధికారి దూడం శ్రీనివాస్ (కరీంనగర్) ఉపాదక్ష్యులు గా %దీ%.మల్లేష్ (అదిలాబాద్), బస్వరాజు శిల్వంత్ (బీదర్/ కర్ణాటక), కాటబత్తిని శంకర్ (కరీంనగర్), కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి (మెదక్), డా "%ూ%.రామలింగం (కామారెడ్డి) గారిని, సాంస్కృతిక కార్యదర్శి గా %దీ%. లక్ష్మి నారాయణ మరియు గడ్డం వేణు (నిజామాబాద్) గారిని, ఆశ్రమ మేనేజర్ గా %జు%. పండరి (కామారెడ్డి) గారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి గ్రామ పెద్దలు. మద్ది మహేందర్ రెడ్డి, ముదాం నర్సింలు, మేకల రాజు, బండారి సంజీవులు, బాలకిషన్ రావు, రాఘవ రెడ్డి, అంబీర్ శ్యామ్ రావు, నల్లవెల్లి గంగారెడ్డి, బాలరాజు గౌడ్, మహిపాల్ రెడ్డి, రనిల్ రెడ్డి, రామశంకర్, ఆంజనేయులు, దేవారెడ్డి, తెనుగు నర్సింలు, దశరథ్, గంగారాం, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మాతాజీ శిష్యులు, భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలకు బయలుదేరిన సిపిఎం నాయకులు...

సూర్య- నవీపేట్:



మండల కేంద్రం నుండి సంగారెడ్డి పట్టణంలో జరిగే సిపిఎం రాష్ట్ర 4వ మహాసభల బహిరంగ సభకు తరలి వెళ్లడం జరిగిందని సిపిఎం మండల కార్యదర్శి నాయక్ వాడి శ్రీనివాస్ అన్నారు. ఆయన మాట్లాడుతూ.. ఉద్యమ సారథి అది కార్మిక కర్షక సమస్యలపై నిరంతరం పోరాటం చేసే పార్టీ మహాసభలను జయప్రదం చేయడానికి వెళుతున్న ప్రతి కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు రమాదేవి, రాజశేఖర్, సావిత్రి, సభ్యులు సాయిలు, వసంత్, పుష్ప పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం

సూర్య మాక్లూర్

ప్రజాస్వామ్య పరిరక్షణకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మహాత్మ జ్యోతిబాపూలే ప్రిన్సిపాల్ స్వప్న అన్నారు.జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని దాస్ నగర్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో శనివారం ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఓటర్ ప్రతిజ్ఞ చేశారు.ఓటు హక్కు విధిగా పొందాలని, ఓటు ఆవశ్యకతను వివరిస్తూ ముగ్గులు వేశారు.అనంతరం విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ఆయా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రశంస పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థినులు పాల్గొన్నారు.



# ముగిసిన మున్సిపల్ పదవీకాలం ప్రారంభమైన ఇన్చార్జి అధికారుల పాలన

**సూర్య కామారెడ్డి**



రాష్ట్రవ్యాప్తంగా ముగిసిన మున్సిపల్ పాలకవర్గాల పదవి కాలం.కామారెడ్డి పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ వార్డ్ కౌన్సిలర్లు కోఆప్షన్ మెంబర్ ల పదవీ కాలం ముగియడంతో ఘనంగా వీడ్కోలు సభ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చి వారిని సన్మానించి వారి సేవలకు జ్ఞాపికలను అందజేసిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ పదవి కాలం ముగియడంతో ప్రజాసేవ చేసే బాధ్యత మరువకూడదు ప్రజల్లో ఉండి వారికి సేవ చేసిన వారు తప్పకుండా గెలిచి మళ్ళీ వస్తారు కౌన్సిలర్ గా గెలిచి సేవ చేసి ఎమ్మెల్యే మంత్రి స్థాయికి చేరిన వారు కూడా ఉన్నారు.ఎంతోమంది కనుమరుగు కూడా అయ్యారు. పదవి కాలం ముగిసిన వీరు తీసుకువచ్చిన సమస్యలపై అధికారులు స్పందించాలి మున్సిపల్ పాలక వర్గాల పదవీ కాలం ముగిసింది. ఇప్పటికే ఒకవైపు గ్రామ పంచాయితీలు, మరోవైపు మండల, జిల్లా పరిషత్ పాలక వర్గాల పదవీ కాలం ముగియడంతో ప్రత్యేక అధికారులతో పాలన కొనసాగుతోంది. ఇప్పుడు మెజార్టీ మున్సిపల్ పాలక వర్గాలు ముగియనుండటంతో అక్కడ ప్రత్యేక అధికారులను నియమించేందుకు కసరత్తు జరుగుతోంది.త్వరలో గ్రామపంచాయతీ మండల జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో రేపటినుండివాటిని ప్రత్యేక అధికారుల ,(స్పెషల్ ఆఫీసర్ల) పాలన పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అన్నారు. మున్సిపాలిటీలకు ఆర్డీవోలు, మున్సిపల్? కార్పొరేషన్‌లకు కలెక్టర్లు స్పెషల్ ఆఫీసర్లుగా బాధ్యతలు నిర్వర్తించేల ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు.అత్యవసర, రెగ్యులర్ గా జరిగే పనులన్నింటికీ ఎలాంటి ఆటంకం లేకుండా ప్రత్యేకాధికారులు చర్యలు చేపడతారు.కీలక అభివృద్ధి పనులు జరగాలంటే కౌన్సిల్ తీర్మానం తప్పనిసరి కావడంతో వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఇప్పటికే కులగననా పూర్తి చేసాము బీసీలకు న్యాయం చేయడానికి కులగణన ప్రకారమే ఎన్నికల్లోకి వెళ్తాం గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం పూర్తి కాగానే పట్టణాల్లోనూ ఎలక్షన్స్ నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు,పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, సీనియర్ మైనార్టీ నాయకులు అన్వర్ అహ్మద్, తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉరుదండ వనిత ఇతర కౌన్సిల్ సభ్యులతో పాటు కోఆప్షన్ నెంబర్లు ఇతర నాయకులు మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మహిళలు అభివృద్ధి ...

**- పెట్రోల్ పంపు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి...**

**సూర్య - నవీపేట్**



మండల కేంద్రంలో గల ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణ ఆవరణలో ఇంటి దీపం ప్రొడ్యూసర్స్ మ్యూచివల్ ఎయిడెడ్ ప్రైమరీ కోపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ పంపును ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేను మ్యాక్స్ సొసైటీ సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మ్యాక్స్ సొసైటీ ఈ విధంగా అభివృద్ధి చెందడం చాలా సంతోషకరమని అభినందించారు. రేపు రాబోయే రోజుల్లో మనము మన పిల్లలు బాగుండాలంటే ముందు మన పిల్లలను బాగా చదివించాలని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక పేద తల్లిదండ్రులకు భారం కాకుండా ఉండేందుకు ప్రైవేటుకు ధీటుగా విద్యా వ్యవస్థను బలోపేతం చేశామని మన ఉపాధ్యాయులు రాబోయే రోజుల్లో 75% రిజల్ట్ చూపిస్తారని తెలిపారు. మహిళలు భర్తల పై ఆధారపడకుండా కరెంటు, బస్సు ప్రయాణం, సిలిండర్ ను ఉచితంగా అందజేస్తున్నామని. రైతులకు 21 వేల కోట్లు రుణమాఫీ చేశామని. రేపటినుండి రైతుల ఖాతాలో రైతు భరోసా డబ్బులు కూడా జమ చేస్తామని గుర్తు చేశారు. కెసిఆర్ చేసిన దౌర్జన్యాలకు మన పిల్లల జీవితాలు చెడిపోకూడదని ఈ కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. లోన్లు తీసుకొచ్చి మన పైన నెలకు 6500 కోట్లు భారం వేశాడని గత ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ప్రజలు అధైర్యపడ వద్దని అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామని తెలిపారు. విజయ డైరీ వల్ల నెలకు 8 కోట్లు ప్రభుత్వం నష్టపోతుందని ఇప్పటికే 100 కోట్లు ఇచ్చామని. ప్రజలందరు విజయ డైరీ ఉత్పత్తులను వినియోగించుకోవాలని. కల్తీ పాలు వల్ల నూటికి ఎనభై శాతం మందికి క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉందని గుర్తు చేశారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసి జన్నేపల్లి మాటు కాలువను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు జంగిటి రామచందర్, ఆర్డీవో రాజేంద్రకుమార్, ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, మ్యాక్స్ సీఈవో జేబన్న, జిల్లా అధ్యక్షురాలు చిన్న గంగు, మండల అధ్యక్షురాలు బేగరి లక్ష్మి, ఓఎం నిర్మల, మేనేజర్ శోబా తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**సూర్య నాగిరెడ్డి పేట్**



ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో లక్ష డప్పులు వెయ్యి గొంతుల సన్నాహక సమావేశానికి గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ వస్తున్నందున ఉమ్మడి జిల్లాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి సన్నాహాక సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపు మేరకు నాగిరెడ్డిపేట మండల ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నిజామాబాద్ కు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు కుంటోల్ల యాదయ్య, మండల అధ్యక్షులు తొంట సాయిలు, కర్రే బాగారి దావీద్, అక్కముల సురేందర్, కుంటోల్ల రాజు మిద్దింటి సామెల్, నల్ల రవి, రాజుపేట సాయిలు, బంధంల అశోక్, లింగంమొల్ల ఉషయ్య పోసాని రాజయ్య, కుంటోళ్ల లక్ష్మణ్, బొల్లారం బూర్రె ప్రవీణ్ లో పాల్గొన్నారు.

## దావోస్ వేదికగా తెలంగాణకు భారీ పెట్టుబడులు హర్షణీయం

**- జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్**

**సూర్య, కామారెడ్డి క్రైం**



ప్రపంచ ఆర్థిక సదస్సు 2025 దావోస్ వేదికగా తెలంగాణ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు రావడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేసారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత పదేళ్ళలో ఎన్నడూ లేని విధంగా భారీ పెట్టుబడుల రికార్డు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ బృందం ఒప్పందాలు కుదుర్చుకుని ముందెన్నడూ లేనిరీతిలో చరిత్ర సృష్టించిందన్నారు. 16 ప్రముఖ కంపెనీలు సుమారు రూ. 1.78 లక్షల కోట్ల మేర పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు చేసుకున్నాయని ఈ ప్రాజెక్టుల వల్ల సుమారు 49,550 మందికి ఉద్యోగాలు వస్తాయని ప్రభుత్వం తెలిపడమే దీనికి నిదర్శనమన్నారు అమెజాన్ వంటి ప్రపంచ దిగ్గజ కంపెనీలు మన రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ పెట్టుబడులకు ముందుకు రావడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌తో ప్రజా ప్రభుత్వం ఏడాదిగా చేపట్టిన ప్రయత్నాలు ఫలించాయని తెలంగాణ కే గర్వకారణమన్నారు.తెలంగాణను అన్ని రంగాలకు కేంద్రంగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఉద్యోగాల కల్పన, ఆదాయం పెంపు, మరింత మెరుగైన సంక్షేమం కోసం ఆర్థికాభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తుందన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి వర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ కి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## నేల మత్తడి కట్టు కాలువ నిర్మాణంతో రైతుల కల నెరవేరింది ఎమ్మెల్యే

**సూర్య,లింగంపేట్**



నేలమత్తడి కాలువ నిర్మాణంతో లింగంపేట్ రైతుల కల నెరవేరిందని ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కట్టు కాలువ నిర్మాణం, సీసీ రోడ్డు పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడతు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసమే పని చేస్తుందని రైతుకు క్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.లింగంపేట్ రైతుల వరప్రదాయని కట్టు కాలువ పూర్తిగా మట్టితో కూడుక పోవడంతో సాగు నీరు అందక రైతులు ఇబ్బందులు పడ్డారు. స్థానిక ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకవచ్చిన ఫలితం లేకుండా పోయింది. విసుకు చెందిన రైతులు స్థానిక ఎమ్మెల్యే మధువన్మోహన్ రావ్ దృష్టికి తీసుకుపోగా స్పందించిన ఎమ్మెల్యే కట్టుకలువ నిర్మాణానికి 49 లక్షలు నిధులు మంజూరు చేశారు. 10 లక్షలు సీసీ రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులను వేగవంతం చేయించారు..ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్,ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నల రాజు, టిపిసిసి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయొద్దిన్,యూత్ అధ్యక్షుడు సుప్పాల రాజు, టౌన్ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,కాంగ్రెస్ నాయకులు మోహిద్, తుమ్మలపల్లి శ్రీనివాస్ రెడ్డి,వంజరి ఎల్లమయ్య, యాదుల్,మైనార్టీ నాయకులు అర్షద్,అట్టెం శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటర్ల ప్రతిజ్ఞ - నేషనల్ ఓటర్స్ డే

**సూర్య రాజంపేట**



భారతదేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై సంపూర్ణ విశ్వాసంతో, మా దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాపాడతామని, ప్రశాంత ఎన్నికల ప్రాముఖ్యతను నిలబెడతామని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి నందు శనివారం ప్రతిజ్ఞ చేసారు . మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఏవిధమైన ఒత్తిళ్లకు లోనుకాకుండా, ప్రతి ఎన్నికలో స్వేచ్ఛగా, న్యాయంగా ఓటు వేస్తామని హామీ ఇస్తున్నాము.ఈ కార్యక్రమంలో డాక్టర్ హరీష్ గౌడ్, డాక్టర్ దివ్యభారతి, డాక్టర్ పద్మశ్రీ, సూపర్వైజర్ మంజూరు, ఫార్మసిస్ట్ పద్మా. పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు..

## రేణుక ఎల్లమ్మ ఉత్సవాలకు హాజరుకావాలని మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో ఉన్న రేణుకా దేవి ఆలయ వార్షికోత్సవాలలో భాగంగా ఫిబ్రవరి నాలుగో తేదీ నిర్వహించే రేణుకా దేవి కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ కు గ్రామ గౌడ సంఘ సభ్యులు శనివారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు దాయారి సాయి రెడ్డి, సొసైటీ చైర్మన్ ఏనుగు వెంకట్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ నర్సారెడ్డి, గౌడ సంఘ సభ్యులు దుబ్బాగౌడ్, రవీందర్ గౌడ్, వెంకట్ స్వామి గౌడ్,సాయగౌడ్,మల్లగౌడ్ తదితరులు ఉన్నారు

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**- విద్యార్థులతో ప్రణామం చేయించిన మండల అధికారులు**

**ముప్కాల్**



ముప్కాల్ మండలంలో నీ పలు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ముప్కాల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, కేజీబీవీ పాఠశాలలో పాల్గొన్న విద్యార్థులతో ఓటరు పై ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిహెచ్ కృష్ణ, ఎంపీడీవో నరేష్ ఆనంద్, ప్రధానోపాధ్యాయులు గంగారం, కేజీబీవీ ఎస్ హెచ్ ఓ వినోద, అంగన్వాడి కార్యకర్తలు, రెవెన్యూ అధికారులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తుల పంపిణీ

**సూర్య నందిపేట్**



మండలంలోని లక్కంపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యువ నాయకుడు బోల్లపల్లి సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం విద్యార్థులకు దుస్తులు,షూ లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వక్తలు మాట్లాడుతూ పాఠశాలలో విద్యాంర్థులకు తన సొంత డబ్బులతో దుస్తులు అందించడం అభినందనీయం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పీఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి అలుక కిషన్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లాలయ్య, ప్రధానోపాధ్యాయులు భూషణ్,ఉపాధ్యాయులు గంగాధర్, యువజన సంఘాల నాయకులు, గ్రామభివృద్ధి కమిటీ సభ్యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే మదన్మోహన్ రావు పర్యటన వివరాలు

**- సొసైటీ వైస్ చైర్మన్ మత్త ప్రశాంత్ గౌడ్**

**సూర్య ఎల్లారెడ్డి**




నేడు అది వారం రోజున ఎమ్మెల్యే మదన్ పాల్గొన్న వివరాలను ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ మత్త మాల ప్రశాంత్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు, సూర్య మేజర్ న్యూస్ తో శనివారం సాయంత్రం మాట్లాడారు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని అనంతరం ఎల్లారెడ్డి లోని లింగారెడ్డిపేట్ అర్బన్ పార్క్ ను శంకుస్థాపన చేస్తారని అలాగే ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ పిల్ల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

